


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 142 ఆదివారం 25-05-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

### రాహుల్ గాంధీకి నాన్

# బెయిలబుల్ వారెంట్



రాంచీ, మే 24: లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై ఝార్ఖండ్‌లోని ప్రజాప్రతినిధుల (ఎంపీ, ఎమ్మెల్యే) కేసుల ప్రత్యేక కోర్టు నాన్‌-బెయిలబుల్ వారెంట్( ఎన్‌బీడబ్ల్యూ) జారీ చేసింది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. 2018లో ఝార్ఖండ్‌లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీ సందర్భంగా రాహుల్‌గాంధీ అప్పటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు(ప్రస్తుతం కేంద్ర హోంమంత్రి) అమిత్‌షాపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "హత్య కేసులో ఉన్నవారు కూడా బీజేపీ అధ్యక్షుడు కావొచ్చు" అని వ్యాఖ్యానించారు. దీనిపై ఝార?ండ్ బీజేపీ నేత ప్రతాప్ కతియార్ 2018 జూలై 9న చాయ్‌బాసాలోని చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్(సీజేఎం) కోర్టులో పరువునష్టం దావా వేశారు. 2020లో ఝార?ండ్ హైకోర్టు ఈ కేసును రాంచీలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీచేసింది. కేసు విచారణను ప్రారంభించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. రాహుల్‌గాంధీకి సమన్లు జారీ చేసినా.. ఆయన విచారణకు హాజరవ్వకపోవడంతో తొలుత బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసింది. దీనిపై రాహుల్ ఝార?ండ్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఈ ఏడాది మార్చి 20న పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో.. ప్రజాప్రతినిధుల కోర్టు తాజాగా నాన్‌-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. వచ్చేనెల 26న జరిగే తదుపరి విచారణకు ప్రత్యక్షంగా హాజరుకావాలని రాహుల్‌గాంధీని ఆదేశించింది.




# కలిసి పనిచేద్దాం

- టీమిండియా స్ఫూర్తి చాటుదాం.. సాధ్యంకాని లక్ష్యమంటూ ఉండదు
- వికసిత భారత్ ప్రతి ఒక్కరి లక్ష్యం - రాష్ట్రాల అభివృద్ధితోనే ఇది సాధ్యం
- నీతి ఆయోగ్ భేటీలో రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

**న్యూఢిల్లీ, మే 24:** "రండి.. కలిసి పనిచేద్దాం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 'టీమిండియా' స్ఫూర్తితో పనిచేస్తే సాధ్యం కాని లక్ష్యమంటూ ఏమీ ఉండదు." అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. శనివారం ఢిల్లీలో ప్రధాని అధ్యక్షతన 10వ నీతి ఆయోగ్ పాలక సమావేశం జరిగింది. 'వికసిత్ భారత్ 2047 కోసం వికసిత రాష్ట్రాలు' అనే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో మరింత వేగం పుంజుకోవాల్సి ఉందన్నారు. "అభివృద్ధి పనుల వేగం మరింత పెరగాల్సి ఉంది. కేంద్రం, అన్ని రాష్ట్రాలు టీమిండియా స్ఫూర్తితో కలిసి పనిచేస్తే అసాధ్యమంటూ ఏమీ ఉండదు." అని వ్యాఖ్యానించారు. "వికసిత భారత్.. అనేది ప్రతి భారతీయుడి లక్ష్యం. ఈ క్రమంలో ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే.. భారతదేశం అభివృద్ధి చెందుతుంది. ఇది 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్ష." అని ప్రధాని ఉద్ఘాటించారు. ప్రతి రాష్ట్రం, ప్రతి నగరం, ప్రతి నగరపాలక సంస్థ, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనేది ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ లక్ష్యసాధనకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే 'వికసిత భారత్' కోసం 2047 వరకు వేచి చూడాల్సిన అవసరం ఉండదని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలు, సౌకర్యాలు, మౌలిక వసతులతో ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రధాని సూచించారు. "ఒక రాష్ట్రం-ఒక ప్రపంచ గమ్యస్థానం.. స్ఫూర్తిని అందిపుచ్చుకుని అభివృద్ధి చేస్తే పొరుగున ఉన్న నగరాలు కూడా అభివృద్ధి చెందుతాయి." అని చెప్పారు. దేశంలో శరవేగంగా పట్టణీకరణ జరుగుతోందని, 'ఫ్యూచర్ రెడీ సిటీస్' దిశగా కలిసి పనిచేయాల్సి ఉందని తెలిపారు. వృద్ధి, సృజనాత్మకత, సుస్థిరత అభివృద్ధికి చోదక శక్తులని ప్రధాని చెప్పారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో మహిళల పాత్రను మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా పెట్టుబడులకు మార్గం సుగమం చేయాలని రాష్ట్రాలను ప్రధాని కోరారు. విధానపరమైన అడ్డంకులను తొలగించడం ద్వారా.. పెట్టుబడులకు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను మెరుగు పరిచేందుకు రెడ్ కార్పెట్ పరవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా విద్య, వ్యవసాయం, ప్రజారోగ్యంపై రాష్ట్రాలు ప్రధానంగా దృష్టిసారించాలని ప్రధాని సూచించారు.

### ఎన్డీయే ముఖ్యమంత్రులతో

# ప్రధాని మోదీ కీలక సమావేశం




న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఎన్డీయే ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రుల కీలక సమావేశం ఆదివారంనాడు న్యూఢిల్లీలో జరుగనుంది. ఈ అత్యున్నత స్థాయి సమావేశం అశోకా హోటల్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ జరుగనుంది. జాతీయ భద్రత, కౌంటర్ టెర్రరిజం, భారత బలగాలు ఇటీవల చేపట్టిన మిలటరీ యాక్షన్, అనంతర క్రమంలో ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలు తదితర అంశాలను ఈ సమావేశంలో చర్చించనున్నట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు ఈ సమావేశంలో పాల్గొనున్నారు. ఇండియా ఇటీవల విజయవంతంగా కౌంటర్ టెర్రర్ ఆపరేషన్ నిర్వహించడంపై కీలకంగా ఈ సమావేశం జరుగనుందని అధికార వర్గాల సమాచారం. ఆపరేషన్ సిందూర్, మిలటరీ దాడుల అనంతరం భారతదేశం తీసుకున్న విస్తృత భద్రతా వ్యూహంపై నాయకులు సమావేశంలో చర్చిస్తారని చెబుతున్నారు. జాతీయ భద్రత, టెర్రరిజంపై ప్రభుత్వ వైఖరిపై ఈ సమావేశం విస్పష్టమైన సందేశం ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఆయా అంశాలపై ఎన్డీయే భాగస్వాముల మధ్య పరస్పర సహకారంపై కూడా చర్చిస్తారు. కాగా, ఇప్పటికే అఖిలపక్ష ఎంపీల బృందం విదేశాల్లో పర్యటిస్తూ, ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న వైఖరిని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఎండగడుతోంది. భారతదేశ సార్వభౌమాధికారాన్ని, భద్రతకు కట్టుబడి ఉన్నామనే బలమైన సంకేతాలిస్తోంది. ఇదే సమయంలో దేశీయంగా కూడా జాతీయ భద్రతపై భాగస్వామ్య పక్షాలతో ఎన్డీయే సమావేశం ఏర్పాటు చేసి, ఐక్యగళం వినిపించేందుకు సిద్ధమవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

### మానుకోట లో ఉక్రెన్,చైనా ఎండి డాక్టర్స్ చే

# "మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ దందా"

**మున్సిపాలిటీ, జిల్లా కేంద్రంలో ఎక్కడ చూసినా విదేశీ ఏం డి డాక్టర్స్ తో కూడిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఫ్లెక్సీల గబ్బు**

**మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ నామ్స్ పై జిల్లా వైద్యాధికారి స్పష్టత పై పలుఅనుమానాలు**




**తొలి సమయం ప్రధాన ప్రతినిధి**
**మహబూబాబాద్ మే 24:**

**"తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు రావాలంటే జనరల్ గా లిక్కర్ దందా, గంజా, గుట్కా, అంబర్, పిడిఎఫ్ బియ్యం, నల్లబెల్లం, మైనింగ్ మాఫియా, ఇసుక, ఫైనాన్స్ మాఫియా, డ్రగ్స్, కల్తీ ఎరువులు, కల్తీ పాలు, కల్తీ ఆహారపదార్థాల హొటల్స్, మాఫియాలు ఈ రంగాలనే ఎంచుకుంటారు.. అలాంటి రంగాల్లో ఒక్కో సారి బాద్యులు చట్టానికి దొరికితే కటకటాలు లెక్కపెట్టాల్సి వస్తొంది అలాంటిదే ఈజీగా మనీ సంపాదించే మార్గల్లో ఇప్పుడు కంటికి కనిపించని మరో సాఫ్ట్ కార్నర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ మెడికల్ దందా, నయా ట్రెండ్ జోరుగా కొనసాగుతోంది, వివరాల్లోకి వెళితే**

### మళ్లీ కరోనా కలకలం..

# కొత్తగా 257 కేసులు



న్యూఢిల్లీ, మే 24: యావత్ ప్రపంచాన్ని వణికించిన కొవిడ్ పూర్తిగా తగ్గిపోయిందని అంతా భావిస్తుండగా, దేశంలోని పట్టణ ప్రాంతాల్లో మహమ్మారి కేసులు పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీతోపాటు మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఈ నెలలో కొత్త కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కొత్తగా ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7 వేరియంట్లు వెలుగు చూశాయని ఇండియన్ సార్స్‌-కోవ్‌-2 జినోమిక్స్ కన్సార్టియం (ఐఎన్ఎసఏసీఓజీ) శుక్రవారం తెలిపింది. ఢిల్లీలో 23 మందికి కొవిడ్ సోకినట్లు తేలింది. ఇది ఇన్‌ఫ్లూయెంజా వంటి జ్వరం మాత్రమేనని ప్రజలు ఆందోళనకు గురి కావద్దని ఢిల్లీ ఆరోగ్యశాఖ మంత్రి పంకజ్ సింగ్ చెప్పారు. కొత్తగా నమోదైన కేసుల్లో 53 శాతం నమూనాల్లో జేఎన్.1 వేరియంట్, 26 శాతం బీఏ.2, 20 శాతం ఇతర ఒమ్రికాన్ వేరియంట్‌లున్నట్లు నిర్ధారించారు. ఈ నెలలో కేరళలో 273 మహమ్మారి కేసులు నమోదు కావడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం నిఘా పెంచాలని అన్ని జిల్లాల వైద్యాధికారులను ఆదేశించింది.

### తెలంగాణకు పట్టిన

# దయ్యం రేవంత్ రెడ్డినే

## కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్ :** తెలంగాణకు పట్టిన దయ్యం రేవంత్ రెడ్డినే.. ఆ దయ్యాన్ని ఎలా వదిలించాలనేది మా ప్రయత్నం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేది మా టార్గెట్. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలనుకుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటుంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు.

# సింధు స్ఫూర్తికి పాక్ తూట్లు

**ఐక్యరాజసమితిలో గర్జించిన భారత్**

యునైటెడ్‌నేషన్స్, మే 24: దాయాది దేశం పాకిస్థాన్ కుటిలత్వంపై ఐక్యరాజ్యసమితి(ఐరాస)లో భారత్ గర్జించింది. సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంపై పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టింది. "65 ఏళ్ల కిందట ఒక మంచి సదుద్దేశంతో, చిత్తశుద్ధితో సింధు జలాల ఒప్పందం చేసుకున్నాం." అని వెల్లడించిన భారత్.. మూడు యుద్ధాలు చేయడం ద్వారా, వేలాది సార్లు ఉగ్రమూకలను భారత్‌పై ఉసిగొల్పడం ద్వారా సింధు జలాల స్ఫూర్తిని పాక్ ఉల్లంఘించిందని స్పష్టం చేసింది. "సింధు జలాలపై పాక్ ప్రతినిధులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎగువ నదీజలాల దేశంగా ఉన్న భారత్.. సింధు విషయంలో ఎప్పుడూ బాధ్యతగానే వ్యవహరించి ంది. అసలు ఈ ఒప్పందంలోని ప్రవేశిక... 'సద్భావన, స్నేహస్ఫూర్తి'ని చాటుతుంది. కానీ, ఈ స్ఫూర్తిని పాక్ మంటగలిపింది." అని ఐరాసలో శాశ్వత ప్రతినిధి, రాయబారి పర్వతనేని హరీశ్ నిప్పులు చెరిగారు. సింధు జలాల ఒప్పందాన్ని దాయాది దేశమే అన్ని రూపాల్లోనూ ఉల్లంఘిస్తోందని ఆయన తేల్చి చెప్పారు.




# విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం

**డిమాండ్‌కు అనుగుణంగా**

**ప్రణాళికలు: భట్టి విక్రమార్క**




**హైదరాబాద్, మే 24:**

తెలంగాణలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 2034-35 దాకా ఏర్పడే డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ కోసం ప్రణాళికలు రూపొందిస్తు న్నామని చెప్పారు. శుక్రవారం రాత్రి బెంగళూ ర్‌లో ప్రాంతీయ విద్యుత్ మంత్రుల సదస్సు జరిగింది. ఇందులో పాల్గొన భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణలో 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందిస్తు న్నామని చెప్పారు. సాంకేతిక, వాణిజ్య నష్టాలను తగ్గించుకోవడంతో పాటు విద్యుత్ సంస్థల ఆర్థిక పురోగతిపై దృష్టి పెడుతున్నా మన్నారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ కేంద్రాల ఏర్పాటును వేగవంతం చేస్తున్నామని తెలిపారు.

# రాహుల్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**- యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్**

**- వైట్ టీ షర్ట్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 24** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర బాలవికాస కేంద్రంలో నిర్వహిస్తున్న వైట్ టీ షర్ట్ 3రోజుల శిక్షణ శిబిరం ముగిసింది. ముగింపు రోజు ముఖ్య అతిథులుగా పాల్గొన్న యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ యువజన కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతు రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైట్ టీ షర్ట్ ఉద్యమం చాలా గొప్పదని, వైట్ టీ షర్ట్ ఐదు మార్గదర్శక సూత్రాలకు చిహ్నం అన్నారు. కరుణ, ఐక్యత, అహింస, సమానత్వం, అందరికీ పురోగతిని ప్రతిభింబిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ వెన్నెముక లాంటిదని దేశవ్యాప్తంగా పార్టీ అభివృద్ధికి ఇది తోడ్పాటునిస్తుం దన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానాలను, కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను యువజన కాంగ్రెస్ నాయకులు మరింత ముందుకు తీసుకెళ్లి దేశంలో బీజేపీ నియంత పాలనకు చరమగీతం పాడాలని సూచించారు. దేశం కోసం నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఎన్నో త్యాగాలు చేశారని వారి వారసుడిగా రాహుల్ గాంధీ కూడా దేశ ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని, ఆయన్ని ఆదర్శంగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేయాల్సిన యువజన కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలన్నారు. సోషల్ మీడియాలో కూడా యువత ముందు ఉండాలని కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం శిక్షణ శిబిరంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ బృందం పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్

**మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలి**

**విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**




**తొలి సమయం వరంగల్ మే 24**

ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. భీమారం స్కిల్ స్టాక్ ఇంటర్ నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధించవచ్చు నన్నారు. మారుతున్నపరిస్థితులకు అనుగుణంగా విద్యా ర్థులను సిద్ధం చేయాలన్నారు. సమాజ స్థాపనలో విద్యార్థులను ఉత్తమమైన, ఆదర్శనీయమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలు గుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, నూతన విషయాలను తెలియజేసాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో RJD సత్యనారాయణ రెడ్డి హన్మకొండ D.E.O వాసంతి, ఎసిపి సైదులు, కోఆర్డినేటర్లు శ్రీనివాస్, సుదర్శన్, డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణకు వైద్యరంగంలో ఎంజీఎం తల్లి లాంటిది

**తొలి సమయం వరంగల్ మే 24**

పేద,మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎంజీఎం దవాఖాన కీలకపాత్రా ఆసుపత్రి అభివృద్ధి,పరిశుభ్రత మన బాధ్యత, కర్తవ్యం వైద్య సిబ్బంది, వైద్యుల పట్ల అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నాయిని తీరుమారకపోతే బదిలీపై వెళ్ళండి,పేద ప్రజలకు సేవ చేయడం బాధ్యతగా ఉండాలి మౌలిక వసతుల పర్యవేక్షణలో అధికారులు, సిబ్బంది బాధ్యత రాహిత్యంగా ఉన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉంది.ఎంజీఎం ఆసుపత్రి అకస్మిక తనిఖీలో ఎమ్మెల్యే నాయిని ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలకు వైద్య రంగంలో మెరుగైన సేవలు అందిచే తల్లి లాంటిది ఎంజీఎం ఆసుపత్రి అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శనివారం రోజున శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య,KUDA చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డితో కలిసి ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీలు చేశారు.ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డుల్లో మొదటగా పర్యటించారు అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. అత్యవసర సేవ విభాగంలో ఉన్న ఎక్స్ రే,ల్యాబ్, ఆక్సిజన్ స్టోర్,సిటీ స్కాన్ ,అల్ట్రాసౌండ్ స్కానింగ్ లను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న భోజనం మరియు బోజన శాల (డైట్) పరిశీలించారు .పురుషుల, మహిళల వార్డ్ లను,ఫార్మసీ స్టోర్,చిన్నపిల్లల అత్యవసర విభాగ కేంద్రాన్ని సందర్శించారు ఆసుపత్రిలో పలు వార్డులలో అపరిశుభ్రంగా ఉండటం, వైద్యులు మరియు సిబ్బంది అందు బాటులో లేకపోవడం రిజిస్టర్ లను సరిగా ఉంచుకోకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు .ఆయా వార్డుల ఇంచార్జ్ లపై అసహనం వ్యక్తంచేశారు.పేద,మధ్యతరగతి ప్రజలకు గుండె లాంటి ఆసుపత్రిని బాధ్య తాయుతంగా ఉంచకపోవడం చాలా బాధాకరమని అన్నారు.ప్రతి ఒక్క సిబ్బంది, వైద్యులు,అధికారులు నైతిక



బాధ్యతగా వ్యవహరించి ఆసుపత్రి పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలన్నారు.ప్రజలకు సేవ విషయంలో,ఆసుపత్రి నిర్వహణ పట్ల అభద్రతా భావం కలిగిన వారిని వెంటనే విధులనుంచి తప్పించాలని, పని చేయలేని పక్షంలో స్వచ్ఛందంగా బదిలీలపై వెళ్లొచ్చు అని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్,RMO,వైద్యులు ఉన్నారు.

# స్ఫూర్తి కార్యక్రమం ద్వారా పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రేరణ

**కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని 11 మండల కేంద్రాల్లో విఫలమైన విద్యార్థులకు అవగాహన తరగతుల నిర్వహణ.**



**తొలి సమయం వరంగల్ మే 24**

ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో విఫలమైన విద్యార్థులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల్లో ప్రోత్సాహం, ప్రేరణ కల్పించడానికి ప్రత్యేకంగా స్ఫూర్తి కార్యక్రమాన్ని రూపొందించారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ విద్యాసంస్థల్లో పదవ తరగతి పరీక్ష రాసి ఫెయిల్ అయిన 649 మంది విద్యార్థులకు శనివారం జిల్లావ్యాప్తంగా గీసుగొండ, సంగెం, వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి, నర్సంపేట, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపూర్, నల్లబెల్లి, నెక్కొండ మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో మండల ప్రత్యేక అధికారులు, మండల విద్యాశాఖ అధికారుల సహకారంతో విద్యార్థులకు అధికారులు, నిపుణుల చేత ప్రత్యేకంగా ప్రేరణ, అవగాహన తరగతులు నిర్వహించడం జరిగింది.పదవ తరగతిలో విఫలమైన పిల్లలు నిరుత్సా హపడకూడదని, విఫలం విజయానికి తొలిమెట్టు అని,వైఫల్యం అనేది మనల్ని మరింత మెరుగుపరుచు కోవడానికి ఒక అవకాశమని, ఇది కేవలం ఒక పరీక్ష మాత్రమే అని, భవిష్యత్తును నిర్ణయించదని, విద్యార్థుల తల్లిదండ్రులు స్నేహితుల సహకారంతో మళ్లీ పరీక్షలు రాసి ఉత్తీర్ణం కావాలన్నారు. జీవితం అంటే కేవలం మార్కులే కాదని, అసలు అవి దేనికి ప్రామాణికమే కాదని, ఫెయిల్ అయినంత మాత్రాన ఓడిపోయినట్లు కాదని, మేధావులు క్రీడాకారుల వ్యాపారులు పరీక్షల్లో తప్పిన వారే అని, విఫలానికి కారణాలు తెలుసుకొని ఓడిపోయిన ప్రతిసారి కసితో చదివి విజయం సాధించాలని విద్యా నిపుణులు, అధికారుల ద్వారా విద్యార్థులకు ప్రేరణ కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో 11 మండలాల మండల ప్రత్యేక అధికారులు డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా ఎస్సి అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రమేష్, మండల విద్య శాఖ అధికారులు , ప్రాధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తొలి సమయం వరంగల్ మే 24**

స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి మాజీ సర్పంచ్ పార్సి శంకర్ రావు ఇటీవల మరణించగా ఆయన చిత్ర పటానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వ్యక్తిగతంగా అత్యంత సన్నిహితంగా ఉండే శంకర్ రావు గారిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గాయపడిన జర్నలిస్టుకు ఆర్థిక సహాయం చేసిన ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్

**తొలి సమయం వరంగల్ మే 24**



వరంగల్: వరంగల్ ఎల్బీ నగర్‌లో నివసిస్తున్న ముజాహిద్ అనే విలేఖరి, ఆంధ్రజ్యోతి దినపత్రికలో సబ్ ఎడిటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సుమారు 25 రోజుల క్రితం ద్విచక్ర వాహనం స్కిడ్ అవడంతో తీవ్రంగా గాయపడిన ఆయనను, తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్( TUWJF) ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ పరామర్శించి ఆర్థిక సహాయం అందించింది.ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, మైనారిటీ జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అవసరమైన సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో TUWJF ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ సాజిద్ పాష, కార్యదర్శి నయీం, కోశాధికారి అమీర్ ఖాన్, సలహాదారులు వహీద్ గుల్షన్, ఇస్మాయిల్ జాబి, ఉపాధ్యక్షులు మహమ్మద్ మున్వర్, ఎండి అక్రం, సీనియర్ జర్నలిస్ట్ జాఫర్, మహివారే నిజామాబాద్ స్టాఫ్ రిపోర్టర్ మిర్జా బేగ్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ఎండి నయీమ్, బాబర్, మహమ్మద్ బషీర్, రఫీక్, సిరాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## చర్చి ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



**తొలి సమయం వరంగల్ మే 24**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఖాజీపేట 62 వ డివిజన్ రహమత్ నగర్లో రూ.10 లక్షలతో CSI సెయింట్ జాన్స్ చర్చి ప్రహరీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి,కొబ్బరికాయ కొట్టిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు .సకాలంలో ప్రహరీ నిర్మాణం పనులు పూర్తి చేయాలని,కావాల్సిన ఏర్పాట్లు చూడాలని స్థానిక నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు ,విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగడ్డ,భద్రకాళి ఆలయ ప్రాంగణాలను పరిశీలించిన ఎమ్మెల్యేలు,మేయర్,KUDA చైర్మన్,కలెక్టర్, కమిషనర్

**తొలి సమయం వరంగల్ మే 24**



నగర అభివృద్ధి,సుందరీకరణకు ప్రజల భాగస్వామ్యం అవసరం అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఈ రోజు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,KUDA చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రావీణ్య,GWMC కమిషనర్ శ్రీమతి అశ్విని తానాజీ వాకడే తో కలసి పెద్దమ్మగడ్డ,గొల్లపల్లి మరియు భద్రకాళి ఆలయ ప్రాంగణంలో పరిశీలించారు.నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక చర్యలు చేపట్టడంలో భాగంగా రోడ్డు వేడేల్పు చేయడం తప్పనిసరి అని అన్నారు.అన్యాక్రాంతం అవుతున్న ప్రాంతాల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# అటవీ ప్రాంతాల అభివృద్ధికి సహకరిద్దాం

## అటవీ సంరక్షణ ఆదివాసీల అభివృద్ధి రెండూ ఆవశ్యమే



**తొలి సమయం వరంగల్ మే 24**

మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అటవీ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం అటవీ ప్రాంతాల అభివృద్ధికి ఫారెస్టు డిపార్టుమెంట్ ఉన్నతాధికారులు, డీఎఫ్ఓలు సహకరించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. అటవీ సంరక్షణ గిరిజనుల అభివృద్ధి రెండూ అనివార్యమేనని అన్నారు. నిబంధనలను పాటిస్తూ అటవీ ప్రాంత ప్రజలను ఇబ్బంది పెట్టకుండా ఫారెస్టు అధికారులు చూడాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, మౌలిక సదుపాయాల కల్పన సంబంధిత పనులు, అటవీ శాఖ అనుమతులకు ఏర్పడిన ఇబ్బందులను పరిష్కరించేందుకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం శనివారం తెలంగాణ సచివాలయంలో జరిగింది. ఈ సమావేశానికి అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలోని కలెక్టర్లు, ఎంఎల్ఏలు వెడ్మా బొజ్జు, కోవా లక్ష్మీ, పాల్వాయి హరీష్, అనిల్ జాదవ్, ఎంఎల్సీ దండే విఠల్, సీసీఎఫ్, డీఎఫ్ఓ, ఐటిడిఎ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను మంత్రులకు వివరించారు. మంత్రి సురేఖ స్పందిస్తూ గిరిజనుల బతుకులు మారాలంటే ఆయా ప్రాంతాల అభివృద్ధి జరగాలని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు, వెడ్మా బొజ్జు, కోవా లక్ష్మీ, డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ అంగన్వాడీలు, స్కూల్ భవనాలు, ఇండ్లు కట్టుకోవడానికి కూడా ఫారెస్టు అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని చెప్పగా ఆయా ప్రాంతాల్లోని డీఎఫ్ఓలకు ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలకు లోబడి ఉన్నవాటిని పరిష్కరించాలని ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వన్యప్రాణి సంరక్షణ, అటవీ భూమి పరిరక్షణ అవసమేనని కానీ, అటవీ ప్రాంత ప్రగతి కూడా అనివార్యమన్నారు. ఇక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ తమ ప్రాంతంలో రోడ్లకి పర్మిషన్ ఇవ్వడం లేదని దాంతో రాకపోకలు ఇబ్బంది అవుతున్నదని చెప్పారు. ఈ విషయంపై ఇచ్చిన ప్రతిపాదనలు, వర్క్ సాంక్షన్ వివరాలు తమ వెంటనే అందజేయాలని సంబంధిత డీఎఫ్ఓను మంత్రి సురేఖ ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో గిరిజనులు బోర్లు వేసుకుంటే ఎక్కడిక్కడ ఇబ్బందులు పెడుతున్నారని ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు మంత్రి సురేఖ దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యేలు నివేదించిన పనుల మీద అధికారులు పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు మంత్రి కొండా సురేఖ. వాటిని మరొకసారి పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. స్టేజ్-1, స్టేజ్-2, స్టేజ్-3 వారీగా పనులను పూర్తి చేయాలని మంత్రి సురేఖ చెప్పారు. స్టేజ్-1లో(వెంటనే అయ్యే పనుల) గురించి రెండు, మూడు రోజుల్లో ఒక ప్రత్యేక నివేదిక అందజేయాలని ఆదేశించారు. అటవీ శాఖ కఠిన నిబంధనల వల్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో అటవీ సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సురేఖ దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకువచ్చారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాలు చూపించాలనే ఉద్దేశంతో అటవీ శాఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, రోడ్లు భవనాల శాఖ, ఐటీడీఏ శాఖలతో శనివారం సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు మంత్రి చెప్పగా వారు తమ సమస్యలు వివరించారు .క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను విస్తృతంగా చర్చించి, ఒక పరిష్కార మార్గాన్ని చూపించాలని అటవీ అధికారులను మంత్రి సురేఖ ఆదేశించారు. గిరిజనుల అభివృద్ధికి అటవీ శాఖ ఉన్నతాధికారులు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. కనీసం సౌకర్యాలైన రోడ్లు, ఆస్పత్రులు, పాఠశాలలు, అంగన్వాడీలు, తాగునీరు, కరెంటు లైన్లు ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. అటవీ చట్టాలపేరు మీద ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. సరైన రోడ్లు లేకపోవడం వల్ల ఆపత్కాలంలో అంబులెన్సులు కూడా వెళ్లలేక పోతున్నాయని మంత్రి సురేఖ, సీతక్కలు ఆవేదన వ్యక్తం చేశారు. అడవుల సరిహద్దుల్లో ఉండాల్సిన చెక్ పోస్టులు గ్రామాల్లో ఏర్పాటుచేసి ఇబ్బందులు పెడుతున్నారని ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారన్నారు. తాము పంపే రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలను పెండింగులో పెట్టడం సరికాదని చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను బట్టి అనుమతులు ఇవ్వకుండా కావాలనే తమ ఫైళ్లని అటవీ అధికారులు పెండింగ్లో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో, అభివృద్ధి కుంటుపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రహదారుల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని అటవీ చట్టాలు చెబుతున్నాయని, 1980 కంటే ముందు ఉన్న పల్లెల్లో రహదారులుంటే అవి పాడైతే అక్కడ మరమ్మతులు చేపట్టవచ్చని, అవసరమైన చోట కొత్త రహదారులు నిర్మించవచ్చని అటవీ చట్టాలు చెబుతున్నాయన్నారు. అయినా అటవీ అధికారులు ఎందుకు అభ్యంతరాలు చెబుతున్నారని అడగ్గా ఎమ్మెల్యేలు లేవనెత్తిన అంశాలకు సవివరంగా సమాధానాలు తెలుపాలని మంత్రి అన్నారు. అటవీ శాఖ నిబంధనలు అడ్డుగా ఉంటే.. చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి అనుమతులు తెప్పించాలని సూచించారు. అటవీ మీద ఆధారపడ్డ ఆదివాసీ గిరిజనులు అటవీ ఉత్పత్తులు సేకరించవచ్చని అటవీ చట్టమే స్పష్టం చేస్తుందన్నారు. అయినా తునికాకు, ఇప్పపువ్వు, పండ్ల సేకరణకు వెళ్లిన ఆదివాసీలను గిరిజనులను ఎందుకు ఇబ్బందులు పాలు చేస్తున్నారని అటవీ అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ ఉత్పత్తులు సేకరించడం గిరిజనులకు ఉన్న హక్కు అని కేవలం వాటి కోసం అడవిలోకి వచ్చేవారిని ఇబ్బంది పెట్టొద్దని చెప్పారు. నిబంధనలకు లోబడే అధికారులు వ్యవహరించాలని చెప్పారు.

# సమాజంలో ఏకత్వం శాంతి సామరస్య స్థాపనకై కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు

## వరంగల్ జిల్లా జడ్జి వి. బి. నిర్మల గీతాంబ




**తొలి సమయం వరంగల్ మే 24**

సమాజంలోని వివిధ రకాల వ్యక్తులు మధ్య నెలకొన్న వివాదాలను సామరస్యంగా శాంతి పూర్వకంగా పరిష్కరించినట్లయితే సమాజంలో శాంతిభద్రతలు పరిఢవిల్లుతాయని వీటి కోసం కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు ఎంతగానో ఉపయుక్తమని వరంగల్ జిల్లా జడ్జి వి. బి. నిర్మలా గీతాంబా అన్నారు. శనివారం వరంగల్లులో మూడు కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను న్యాయమూర్తి ప్రారంభించారు. ఎల్.బి. నగర్ లో ముస్లిం కమ్యూనిటీ సెంటర్, బాపూజీ భవన్ లో ఆల్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ మరియు పాపాయిపేట్ చమన్ లో వాసవి మీడియేషన్ సెంటర్లను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వహక అధ్యక్షులు జస్టిస్ సుజోయ్ పాల్ గారి ఆదేశాల మేరకు ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా సెంటర్లలో మధ్యవర్తులుగా వ్యవహరించే పెద్దమనుషులకు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఇదివరకే మూడు రోజుల శిక్షణ ఇచ్చినట్లు ఆమె ప్రకటించారు. ఈ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రాల్లో ఎవరైనా తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని అట్టివారికి ఉచితంగా సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తారని అన్నారు. ఏదైనా సమస్యలు పోలీస్ స్టేషన్ లేదా న్యాయస్థానాలకు వెళ్లినట్లయితే ఇరుపక్షాల మధ్య కక్షలు కార్పణ్యాలు ఇంకా పెరిగిపోయే అవకాశం ఉంటుందని అందుకే ఈ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రాల ద్వారా సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించే ప్రయత్నం చేస్తారని, అందువల్ల ఇరుపక్షాల మధ్య స్నేహబంధం బలపడుతుం దన్నారు. పోలీస్ స్టేషన్లకు మరియు రెవిన్యూ అధికారుల వద్దకు వచ్చే తగాదాలను ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లకు పంపించడం ద్వారా రాజీమార్గంలో పరిష్కరించే ప్రయత్నం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ విధంగా మధ్యవర్తిత్వ కేంద్రాలలో పరిష్కరించబడిన వివాదాలకు లోక్ అదాలత్ ద్వారా తీర్పులను జారీ చేస్తారని, ఇవి అంతిమమైన అప్పిలు రహితమైన తీర్పులని ఆమె తెలిపారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. సాయికుమార్ ఆయా కమ్యూనిటీ పెద్దలు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న మేకల మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్



**తొలిసమయం, ఇల్లందు.మే, 24.**

కామేపల్లి మండలం పండి తాపురం గ్రామానికి చెందిన భూక్యా -శంకర్ బద్రి ల కుమార్తె మన్విత, మనోజ్ ( బయ్యారంమండలం మిర్యాల పెంట శివారు సాంబ తండా గ్రామానికి చెందిన మాలోత్ బన్య, అంకి ల కుమారుడు) ల వివాహం కార్యక్రమంలో శనివారం నాడు డిసిసిబి డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. తదనంతరం ఖమ్మం నగరం ఖానాపురం కు చెందిన బయ్య కోటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో శనివారం నాడు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ తో పాటు జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరియు వైరా మండలం అష్ట గుర్తి గ్రామానికి చెందిన గుమ్మ హుస్సేన్ గారి తండ్రిగారైన నాగేశ్వరరావు మరణించడంతో వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లోడిగరామయ్య ఉపేంద్రమ్మ, మానుకొండ రవికుమార్ భూలక్ష్మి, లోడిగ కృష్ణకాంత్ ప్రవల్లిక, లోడిగ రాహుల్ కాంత్ అనిత, గుమ్మ సైదులు, గుమ్మ వెంకటేశ్వర్లు, బండారు ప్రభాకర్ భూక్య బాల, పాటిబండ్ల ప్రసాద్ మరియు తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఈ నెల 26 నుండి సర్వేయర్లకు శిక్షణ తరగతులు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ మే 24**

భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ దేశాయిపేట లోని సికేఎం కళాశాలలో 315 లైసెన్స్ సర్వేయర్ల అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో శిక్షణ మరియు 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు థియరీ మరియు ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఎంపికైన సర్వేయర్లు శిక్షణ తరగతులకు హాజరై భూభారతి చట్టంపై సంపూర్ణ అవగాహన పొందాలని కలెక్టర్ తెలిపారు. .

# 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పునరావాసం, పరిహారం చెల్లించకుంటే జే కేఓసీ నీ అడ్డుకుంటాం

## హెచ్చరించిన:అఖిల పక్షం



**తొలిసమయం, ఇల్లందు.మే, 24.**

జే కే ఓసీ విస్తరణ ప్రాజెక్టు లో వ్యవసాయ భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పునరా, పరిహారం చెల్లించాలని, ఓసీ తీసే ప్రాంతం మినహా మిగిలిన సింగరేణి క్వార్టర్స్ సొంత ఇండ్ల భూమిని రెవెన్యూ కు అప్పగించాలి, ఓసీ ప్రభావిత ప్రాంతాల్లో త్రాగు నీరు,పారిశుధ్యం, రోడ్లు డ్రైనేజీ,ఇందిరమ్మ ఇళ్లు సింగరేణి సంస్థ ద్వారానే చేపట్టాలి. ఓసీ ప్రభావిత ప్రాంతాల యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పించాలని కోరుతూ జే కే ఓసీ ప్రభావిత ప్రాంత అఖిలపక్ష నేతలు ఈ .ఈసందర్భంగా అఖిల పక్ష నాయకులు మాట్లా డుతూ సింగరేణి ఓసీ ప్రభావిత ప్రాంత ప్రజల బాగోగులు చూసు కుంటే ఓసీ పనులు సాగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ అబ్దుల్ నబి, అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జిల్లా నేత కె సారయ్య, ఐఎన్టియుసి, కాంగ్రెసు నేత జే వెంకటేశ్వర్లు,సీపీఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ నేత తొడేటి నాగేశ్వరరావు, బిఆర్ఎస్ మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, క్లింట్ రోచ్ టీడీపీ , ఎం ఎల్ న్యూ డెమోక్రసీ నేత రాంసింగ్, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, విజయ లక్ష్మి నగర్ మాజీ సర్పంచ్ పూనెం కవిత, వెన్నంపల్లి శ్రీనివాస్ సీపీఐ,గుళ్ల మొగిలి, టీడీపీ, గుళ్ల సదయ్య , సదరం మహేష్ బీఆర్ఎస్, టీ లాలు సిపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, కాంగ్రెస్ సూరపాక సత్యనారాయణ, సిపిఎం తాళ్లూరి కృష్ణ దనసరి రాజు, మాచర్ల విజయ్, పోతిరెడ్డి సారంగపాణి, పూనేమ్ మధు,బి హర్సింగ్, సత్యం, బంటు యాదగిరి,రాజు, రెంటాల సదా, కే మహేష్, తదితరులు పాల్గొని, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ కృష్ణయ్యకు సమర్పించారు.

# ఇల్లందు ఆర్టీసీ బస్టాండులో పేరుకే కుర్చీలు

## పట్టించుకునే నాధులే లేరు





**తొలిసమయం, ఇల్లందు.మే, 24.**

కూర్చోవాలంటే ఇలా సపోర్ట్ తీసుకోవాలి, అలా సపోర్టు తీసుకపోతే కింద పడిపోవాల్సిందేఅన్నీ ఉన్న అల్లుళ్ల నోట్లో సనిలా తయారయింది మన ఇల్లందు ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న కుర్చీలు పట్టించుకునే నాధుడు లేరుప్రయాణించే ప్యాసింజర్ల తో మాకేంటి ఆదాయం వస్తే చాలు.. కొత్త కుర్చీల తీసుకురాలేరు.. ఉన్న కుర్చీలన్న రిపేరు చేస్తే ప్రయాణికులు బస్సుల కోసం పడిగాపులు కాస్తూ ఆ కుర్చీలలో కూర్చుంటారు.. దీనిని గమనించి ఇల్లందు అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు కనీసం పై స్థాయి అధికారులు అన్న గుర్తించి రిపేరు చేయించగలరని ప్రయాణికులు కోరుకుంటున్నారు...

